# ఇంటింటి ప్రచారం చేపట్టండి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- కథలాపూర్ బీఆర్ఎస్ కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జిలతో ప్రత్యేక సమావేశం
- కట్లకుంటలో చల్మెడతో కలిసి ప్రచారం



**మేడిపల్లి: కట్లకుంటలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బోయినపల్లి వినోద్‌కుమార్**

కథలాపూర్/మేడిపల్లి, నవంబర్ 22: కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఓటరుకు మరోసారి గుర్తుచేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కథలాపూర్ మండలకేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు, బూత్‌ఇన్‌చార్జిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరించాలని, చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. కట్లకుంటలో జరిగిన కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, సర్పంచ్ గడ్డం నారాయణరెడ్డి, ఎంపీటీసీ పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మిట్టపెల్లి రమేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిన్‌పల్లి అజిత్‌రావు, దూలం సంపత్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# ఏడాదిలోపు సమస్యలన్నీ పరిష్కరిస్తా





**వేములవాడ: 23వ వార్డు ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు, కథలాపూర్: భూషణరావుపేటలో ఇంటింటా ప్రచారంలో లోక బాపురెడ్డి**

- అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి...అభివృద్ధి చేసి చూపిస్తా
- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు



**కథలాపూర్: గూండ్లపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చల్మెడ అల్లుడు నిఖిల్**


వేములవాడ, నవంబర్ 22: వేములవాడ పట్టణ సమస్యలన్నీ ఏడాదిలోగా పరిష్కరిస్తానని బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హామీ ఇచ్చారు. బుధవారం వేములవాడ పట్టణంలోని 14, 23వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి, సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలంటూ అభ్యర్థించారు. అనంతరం వార్డు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. వేములవాడను వెన్నెలవాడగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, కౌన్సిలర్లు సిరిగిరి రామ్‌చందర్, గోలి మహేశ్, కోఆప్షన్ సభ్యుడు కట్కూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఏనగు మనోహర్‌రెడ్డి, రామతీర్థపు రాజు, నామాల లక్ష్మీరాజం, గూడూరి మధు, కందుల క్రాంతికుమార్, ముప్పిడి శ్రీనివాస్, కొండ నర్సయ్య, గజానంద రావు, కమలాకర్‌రెడ్డితోపాటు పలువురు ఉన్నారు.

### భూషణరావుపేటలో బాపురెడ్డి

కథలాపూర్, నవంబర్ 22: భూషణరావుపేట గ్రామంలో బుధవారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ఇంటింటికీ వివరిస్తూ అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, బద్దం మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### గూండ్లపల్లిలో..

మేడిపల్లి, నవంబర్ 22: గూండ్లపల్లిలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు అల్లుడు నిఖిల్ ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండల కేంద్రంతోపాటు కొండాపూర్, కాచారం, భీమారం మండల కేంద్రంతోపాటు కాచారం, వెంకట్రావుపేట, రాగోజిపేట, ఒడ్యాడు, దేశాయిపేట, లింగంపేట, మన్నెగూడెం తదితర గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, సర్పంచులు ఈర్నాల సంపత్‌కుమార్, ద్యావనపెల్లి అభిలాశ్, బాలసాని లహరిక, మారుతీగౌడ్, చెక్కపెల్లి అరుణ, రఘు, ఎంపీటీసీలు పల్లి అర్జున్, సుధవేని లక్ష్మి, భూమేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు కాటిపెల్లి శ్రీపాల్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కానుగంటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్, నాయకులు ఎండీ రాజబోస్, బంగారు దీపక్ తదితరులు పాల్గొన్నారు.





**కోనరావుపేట: మర్తనపేటలో చల్మెడకు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మామిడిపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు**

## 'గంభీర్‌పూర్‌ను మండలం చేయాలి'

కథలాపూర్, నవంబర్ 22: గంభీర్‌పూర్ గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ బుధవారం గ్రామస్తులు వేములవాడలో ఎమ్మెల్యే రమేశ్ బాబు, బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును కలిసి విన్నవించారు. ఇందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మండల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, సర్పంచ్ పోతు సింధూజ, ఉప సర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

బోయినపల్లి, నవంబర్ 22: మాన్వాడ గ్రామానికి చెందిన పలు పార్టీల యువకులు బుధవారం బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఐరెడ్డి గీత, బీఆర్ఎస్ నాయకుడు మల్లారెడ్డి, యూత్ నాయకుడు గోవర్ధన్, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి ఉన్నారు.

## వాహనాల తనిఖీ

బోయినపల్లి, నవంబర్ 22: తడగొండ వద్ద బుధవారం వేములవాడ రూరల్ సీఐ కృష్ణకుమార్, ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. బోయినపల్లి నుంచి గంగాధర వైపు, గంగాధర నుంచి బోయినపల్లి వైపు వస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

## నగదు పట్టివేత

తెలంగాణ చౌక్, నవంబర్ 22: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సరైన పత్రాలు, రసీదులు లేకుండా డబ్బులు తరలిస్తే సీజ్ చేస్తామని టౌన్ సీఐ ఉపేందర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కార్గిల్ లేక్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఓ వ్యక్తి వద్ద సరైన పత్రాలు లేకుండా రూ. 1,84,000 తరలిస్తుండగా పట్టుబడినట్లు పేర్కొన్నారు. ఎలాంటి పత్రాలు లేనందున సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు వెల్లడించారు. కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎవ్వరు కూడా రూ. 50వేల కంటే ఎక్కువగా తీసుకుపోరాదని తెలిపారు. అవసరముండి తీసుకెళ్తే సరైన రసీదులు వెంట తీసుకెళ్లాలని సూచించారు.

## పారదర్శక ఎన్నికల నిర్వహణకే ఫ్లాగ్ మార్చ్

తెలంగాణ చౌక్, నవంబర్ 22: రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి కేంద్ర బలగాలతో పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల టౌన్ సీఐ ఉపేందర్ పేర్కొన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి మాట్లాడారు. ఓటర్లు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇక్కడ ఎస్ఐ మల్లేశం, ఆర్ఎస్ఐ రాజు, రమేశ్, పోలీస్, బీఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## హోంగార్డ్‌కు ఆత్మీయ వీడ్కోలు

తెలంగాణ చౌక్, నవంబర్ 22:జిల్లా పోలీస్‌శాఖలో హోంగార్డ్‌గా 33 సంవత్సరాలు సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన వెంకటేశంను ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో వెంకటేశంను శాలువాతో సన్మానించి వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ. 10 వేల చెకును అందజేసి మాట్లాడారు. పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన కుటుంబంలో ఎలాంటి సమస్యలు వచ్చినా తమను సంప్రదించ వచ్చని సూచించారు. ఇక్కడ ఆర్ఐలు రమేశ్, మధుకర్, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్, హోంగార్డ్ దేవరాజు, రవీందర్ ఉన్నారు.

## విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 18: బొప్పాపూర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జాగిరి శ్రీనివాస్‌కు చెందిన ఇల్లు దగ్ధమైంది. కాగా కొంత కాలంగా శ్రీనివాస్ పక్షవాతంతో మంచానికే పరిమితమై ఉన్నాడు. బుధవారం అతడి భార్య దేవేంద్ర ఇంట్లో నిత్యావసర సరుకులు తెచ్చేందుకు బయటకు వెళ్లగా శ్రీనివాస్ మంచంపై పడుకుని ఉన్నాడు. అతని తల్లి రాజవ్వ ఇంట్లోనే ఉండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అచేతనావస్థలో ఉన్న శ్రీనివాస్‌ను తల్లి రాజవ్వ ఇంటి నుంచి బయటకు తీసుకొచ్చి ఇరుగుపొరుగువారికి సమాచారం అందించారు. అప్పటికే ఇంట్లోని బీరువాలో రాజవ్వ దాచుకున్న రూ.8వేలు, బట్టలు, నిత్యావసర సరుకులు కాలి బూడిదైనట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

## భక్తి భావనతో మానసిక ప్రశాంతత

ముస్తాబాద్, నవంబర్ 22: మానసిక ప్రశాంతతకు భక్తి భావన ఎంతో తోడ్పడుతుందని నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు గృహంలో ఎంపీపీ దంపతులు నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇక్కడ టెక్స్‌టైల్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గూడూరు ప్రవీణ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగారావు, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, అగ్గి రాములు, ఆర్‌బీఎస్ కన్వీనర్ గోపాల్‌రావు, జడ్పీటీసీ నర్సయ్య ఉన్నారు.